క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



బాబుల్ రెడ్డిని సన్మానిస్తున్న ముస్లిం సోదరులు

బేతంచెర్ల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజ అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఈనెల 22న రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బాబుల్ రెడ్డిని ముస్లిం మైనార్టీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఖాజా, నాయకులు సలీం, సయ్యద్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: ప్రమాద సమయంలో బాధితులకు మనం చేసే రక్తదానం ప్రాణదానంతో సమానమని తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, పారిశ్రామిక వేత్తలు హుసేన్‌రెడ్డి, గుండాగోపాల్ అన్నారు. బుధవారం పట్టణంలోని నయార పెట్రోలు నిర్వాహకులు మల్లు హుసేన్ రెడ్డి, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. యువకులు, పారిశ్రామిక వేత్తలతో పాటు తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి రక్తదానం చేశారు. కార్యక్రమంలో లైఫ్ రక్త సహాయబృందం కన్వీనర్ రవి, సభ్యులు శ్రీను, విఘ్నేశ్వర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

షాదీఖానా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

డోన్ టౌన్ : మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.40లక్షలతో నిర్మించిన షాదీఖానా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26న సాయంత్రం మంత్రి బుగ్గన చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆహ్వాన పత్రికలను బుధవారం షాదీఖానా నిర్వాహకుడు దస్తగిరితో కలిసి ఆయన 15,16 వార్డుల్లో ముస్లింలకు అందజేశారు.

పరామర్శ

సంజామల: మండల పరిధిలోని కమలపూరి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు దాట్ల సర్వేశ్వర్ రెడ్డి తండ్రి దాట్ల కృష్ణారెడ్డి (80) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కుమారుడు కాటసాని ఓబుల రెడ్డి దాట్ల కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే వైస్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

సాగులో సాంకేతిక పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రమణయ్య

బనగానపల్లె : సాగులో రైతులు సాంకేతిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని యాగంటిపల్లె కృషి విజ్ఞాన(కేవీకే) వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రమణయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయ సాంకేంతిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయం రైతుల స్థితిగతుల పై విద్యార్థులు అవగాహన పెంచుకొని వీటి ఆదారంగా భవిష్యత్తులో పరిశోధనలు చేయాలని సూచించారు. ముత్యాలసాగు డ్రోన్ పిచికారీ, నీటి సంరక్షణ సాగు, సేంద్రీయ వ్యవసాయం, పట్టు పురుగుల పెంపకం, మిద్దె తోటల పెంపకం వంటి అధునాతన సాంకేతికతల పై రైతులకు నమూనాల రూపంలో వివరించారు. కార్యక్రమంలో కేవీకే ఏఓ సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రవిగౌడ్, విద్యార్థులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

బనగానపల్లె రూరల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని దూదేకులహసిని జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సాలేహాబేగం బుధవారం తెలిపారు. ఈ నెల 20-23 వరకు నంద్యాల పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి కర్నూలు జట్టుతరుపున దూదేకుల హసిని,మరో విద్యార్థిని లక్ష్మీశ్రావణి జూనియర్ విభాగం కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. అయితే దూదేకుల హసిని ప్రతిభకనబరచి జాతీయ స్థాయి జూనియర్ కబడ్డి పోటీలకు ఎంపికై న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిశోర్,వీరన్న, పిడతల ఆనంద రావు,శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రానికి మహర్దశ!

- రూ.2.20 కోట్లతో అభివృద్ధి పనులు
- ట్రాఫిక్ నియంత్రణకు డబుల్ రోడ్డు
- సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు



యాగంటి క్షేత్రం ఏరియల్ వ్యూ



డబుల్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసిన దృశ్యం

బనగానపల్లె : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పేరొందిన ప్రముఖ శైవక్షేత్రానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహర్దశ పట్టింది. పురాతన ఆలయాలకు ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం యాగింటి క్షేత్రం అభివృద్ధికి చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో యాగంటి క్షేత్రం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉమామహేశ్వరస్వామి కొలువైన యాగంటి క్షేత్రంలో రూ. 2.20 కోట్లలో చేపట్టిన అభివృద్ధి పనులు దాదాపు పూర్తయ్యాయి. ఆలయంలోకి ప్రవేశించు ముందు భాగం నుంచి మలుపు వరకు విశాలంగా సీసీ డబుల్ రోడ్డు నిర్మించారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం ఆకట్టుకుంటుంది. కల్యాణ కట్ట, డ్రైయిన్స్ సైడ్‌వాల్స్ పనులు పూర్తయ్యాయి. యాగంటి క్షేత్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేలా ఏర్పాటు చేశారు. భక్తులకు అవసరం మేరకు చిన్నపాటి మౌలిక వసతుల పనులు సాగుతున్నాయి. ఎర్రమల కొండల్లో వెలసిన యాగంటి క్షేత్రంలో ఉమామహేశ్వరులు ఏకశిలారూపంలో కొలువై ఉన్నారు. విజయనగర రాజుల కాలంలో యాగంటి క్షేత్రం నిర్మించినట్లు ప్రతీతి. ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక మహాశివరాత్రి ఆరాధన ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు ఉమామ హేశ్వరులను దర్శించుకునేందుకు తరలివస్తుంటారు. యాగంటి క్షేత్రానికి కొత్తశోభ సంతరించుకోవడంతో బనగానపల్లె, పాణ్యం ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డికి భక్తులు, ప్రజలు కృజ్ఞతలు తెలుపుతున్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి టీటీడీ రూ. 3 కోట్లు

తిరుమల తిరుపతి దేవస్థానం యాగంటిలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసింది. మండపం నిర్మాణానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి విలువైన సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం ద్వారా రూ.30లక్షల కాంట్రిబ్యూషన్ చెల్లించారు. గతేడాది కల్యాణ మండపం నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం జరిగింది. అగ్రిమెంట్ కూడా పూర్తికావడంతో త్వరలో కల్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్తీక మాసోత్సవ సందర్భంగా రెండేళ్లుగా ఆకాశ మహాదీపోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు.

పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు



ఉమామహేశ్వరులను దర్శించుకునేందుకు యాగంటి క్షేత్రానికి ప్రతి రోజు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఉత్సవాల్లో సందర్భాల్లో భక్తులు భారీగా వస్తుంటారు. ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పాటు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిల పూర్తి సహకారం లభిస్తుంది. కాటసాని సోదరుల సహకారంతో భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇంకా మరిన్ని వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

– తొటబుచ్చిరెడ్డి ఆలయ చైర్మన్

యాగంటి క్షేత్రానికి ఎంతో ప్రాముఖ్యత



యాగంటి క్షేత్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. స్వామివారి దర్శనార్థం ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. భక్తులకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాం. ఆలయ ముందు భాగం సీసీ రోడ్డు నిర్మించాం. ప్రత్యేకించి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఆకట్టుకుటుంది. ఆలయానికి కాంతులతో కూడిన రహదారిలా ఉంది. గతంలో కంటే వసతులు మెరుగుపడ్డాయి. చాలా సంతోషంగా ఉంది.

– చంద్రశేఖర్‌రెడ్డి ఆలయ ఈఓ. యాగంటి క్షేత్రం



యాగంటి క్షేత్రంలో ఏకశిలా రూపంలో కొలువైన ఉమామహేశ్వరులు

యాగంటిలో అభివృద్ధి పనులు	
సీసీ రోడ్లు	రూ. కోటి
డ్రైయిన్స్	రూ.36లక్షలు
సైడ్‌వాల్	రూ.24లక్షలు
టాయిలెట్స్	రూ.33లక్షలు
సెంట్రల్ లైటింగ్ డివైడర్స్	రూ.18లక్షలు
కల్యాణ కట్ట	రూ.3లక్షలు
టోల్‌గేట్	రూ.2.50లక్షలు



కల్యాణ కట్ట ఏర్పాటు చేసిన దృశ్యం

అభివృద్ధిని కళ్లుండి చూడలేని టీడీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను కళ్లు ఉండి చూడలేని వ్యక్తులు టీడీపీ నాయకులు అని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఎద్దేవా చేశారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో బుధవారం వారు మాట్లాడుతూ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం గ్రాఫిక్స్‌తో ప్రజలను మభ్యపెడుతుందని ధర్మవరం తన ప్రచారంలో పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల మహోత్సవంలో టీడీపీ ఇన్‌చార్జ్ పాల్గొనాలని, అప్పుడు నిజం అర్థం అవుతుందన్నారు.

సొంత గ్రామానికి ఏమి చేశావ్ ?

ఇరవైఏళ్ల రాజకీయ జీవితంలో మూడు పార్టీలు మార్చిన సుబ్బారెడ్డి తన సొంత గ్రామమైన ధర్మవరం గ్రామాన్ని ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. మంత్రి బుగ్గన ఆధ్వర్యంలోనే ధర్మవరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్క ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించామని వివరించారు.

వార్డు మెంబర్‌గానైనా గెలిచావా !

వార్డు మెంబర్‌గా కూడా గెలువని ధర్మవర సుబ్బారెడ్డి స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నారని, దేశంలోనే గర్వించదగ్గ ఆర్థిక మంత్రులలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నాల్గవ స్థానంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని వారు హితవు పలికారు. తన సీటుకే గ్యారెంటీలేని పరిస్థితి ఉందని, ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడాలన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై దమ్ముంటే ధర్మవరం బహిరంగ చర్చకు రావాలని రాజశేఖర్‌రెడ్డి సవాల్ విసిరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, కౌన్సిలర్లు మిట్టా రవి, మహేశ్వరరెడ్డి, నాయకులు ఆర్ఈ రాజవర్ధన్, కాలేషా, రవి రెడ్డి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బుగ్గన పర్యటనను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్

బేతంచెర్ల: డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈనెల 26,27, 28, 29 తేదీలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబుల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక అమ్మవారి శాలలో ఆర్యవైశ్యులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపాదికన తాగునీటి సమస్య పరిష్కారంతోపాటు విద్య, వైద్య, రహదారులుతో పాటు అన్ని అన్ని రంగాలలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను కొనియాడారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గుండా గోపాలు, అధ్యక్షులు కందగడ్డల మోహన్‌రావు,కార్యదర్శి గురవయ్య, ట్రెజరర్ జయచంద్రయ్య, ఆర్యవైశ్యులు ఆర్వేటి శేఖరయ్య, బళ్లాని సూర్య, శేషా మోహన్, శేషఫణి పాల్గొన్నారు.


29 తాగునీటి సరఫరాను ప్రారంభించనున్న మంత్రి

డోన్ నియోజకవర్గంలోని ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన తాగునీరు అందించేందుకు వాటర్ గ్రిడ్ పథకం కింద రూ.350 కోట్లతో పైప్‌లైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈనెల 22న గోరుకల్లు రిజర్వాయర్ నుంచి మండలంలోని బుగ్గానిపల్లె తాండ వరకు నీటి సరఫరాకు సంబంధించి నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతం అయ్యింది. ఈనెల 29న మొదట బేతంచెర్ల పట్టణానికి తాగునీటి ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈసందర్భంగా ఏర్పాట్లను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మేగా కంపెనీ ఇంజనీర్ వాసు పరిశీలించారు.


విగ్రహ దాతకు సన్మానం

కొలిమిగుండ్ల: కోర్నపల్లె గుండం ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో నిర్మించిన పట్టాభిరాముడి విగ్రహాదాతను బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టాణానికి చెందిన ప్రతాప్‌రెడ్డి రూ.9లక్షలు వెచ్చించి ఏక శిలపై 12మంది దేవతామూర్తులు ఉండే విగ్రహాన్ని తయారు చేయించారు. ఈనెల 22న పట్టాభిరాముడి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్ట చేశారు. గర్భాలయంలో గోపురం,ఇతర నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉన్నందున ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం



బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

బనగానపల్లె : గ్రామీణ క్రీడా ఆణిముత్యాలను గుర్తించి ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. అనంతరం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, కొలిమిగుండ్ల మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అంబటిగుర్విరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు చక్కటి అవకాశం 'ఆడుదాం ఆంధ్రా'

డోన్: క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు చక్కటి అవకాశమని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష అన్నారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హైస్కూల్‌లో బుధవారం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి పోటీలను ఇక్కడ నిర్వహిస్తుండటం సంతోషకరమన్నారు. ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, కౌన్సిలర్ మేకల విమల, కోఆప్షన్ సభ్యులు రఫీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



లబ్ధిదారురాలికి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని ఎస్‌వీ చైతన్య స్కూల్, ఆంజనేయస్వామి దేవాలయం, కూరగాయాల మార్కెట్ వీధుల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. అవుకు, బనగానపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు కాటసాని తిరుపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు అధ్యక్షురాలు దీవెనమ్మ, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మతో కలిసి ఆయా కాలనీల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు నవరత్నాల పథకాల ద్వారా చేకూరిన లబ్ధికి సంబంధించిన వివరాల బుక్‌లెట్‌ను అందజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లపాటు కరోనా కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగించారని గుర్తు చేశారు. కరోనా కష్టకాలంలో ప్రజల ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకోని టీడీపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, నాయకులు నేడు ఎన్నికల వస్తుండడంతో ప్రజల్లో తిరుగుతూ మోస పూరిత హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ మేరకు ఏ నాయకుడి పాలనలో న్యాయం జరిగిందో ఆలోచించి మేలు జరిగింటే తనకు అండగా నిలువాలని సీఎం జగనన్న పిలుపునిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, పీఆర్ఏఈ మహేష్,ఈఓ ఖాలీల్, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్లు, గృహసారధులు సత్యంరెడ్డి, క్రిష్ణారెడ్డి, ఉమ్మడి శ్రీకాంత్‌రెడ్డి, సాధుల రవీంద్రారెడ్డి, సుదర్శన్, మెట్టుపల్లె రమణ, జయమధుగౌడ్, శేఖర్‌రెడ్డి, గంగుల రాజశేఖర్‌రెడ్డి, తిరుపాల్‌గౌడ్, కార్పెంటర్ రఫీ, నాగప్ప, కూరగాయాల మహబూబ్‌బాషా, రహీమాన్, రోటో, లక్ష్మీకాంత్‌గౌడ్, షాఫీర్, శ్రీనువాసులు, కంబగిరి, శివ, వంశీ, మస్తాన్, బాలు, నారాయణ, యల్లయ్య, సురేష్, కృష్ణ, కిశోర్ తదతరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం



చేపల మార్కెట్ భవన సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : మత్స్యకారులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా ఉందని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగనన్న పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కొండపేట జుర్రేరువాగు సమీపంలో రూ.10 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన చేపల మార్కెట్ భవన సముదాయాలను ఎమ్మెల్యే కాటసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు సబ్సిడీపై పలు పథకాలను అందజేయడం జరుగుతుందని, రూ.10 లక్షల బీమా కల్పించిందన్నారు. బనగానపల్లెలో చేపల విక్రయాలకు సరైయైన వసతులులేనందున మార్కెట్ భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మత్స్యకారులు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని తనయుడు యువనేత కాటసాని ఓబులరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ, ఎంపీడీఓ శివరామయ్య, పీఆర్ ఏఈ మహేష్, పంచాయతీ ఈఓ ఖలీల్, షేక్ ముస్లిం కార్పొరేషన్ చైర్మన్ అబ్దుల్ ఖైర్, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, ఎంపీటీసీ సభ్యులు తహీర్, వెంకటసుబ్బయ్య, ఫిషరీస్ అసిస్టెంట్ శిరోమణి, భానుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, మత్స్యకారుల సంఘం నాయకులు నాగేంద్ర, గోపాల్, శివశంకరయ్య, మద్దయ్య,లావు రామాంజనేయులు, మధు, రామకిట్టు, మద్దిలేటి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కులగణనను పక్కగా చేయాలి

సంజామల: కులగణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ నాగకుమార్ సూచించారు. మండల పరిధిలోని ఆకుమల్ల, వసంతాపురం, కమలపూరిలో నిర్వహిస్తున్న సర్వేను బుధవారం ఈఓ ఆర్‌డీ పాపా రాయుడుతో కలసి ఎంపీడీఓ నాగకుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు దినేష్, జ్యోతి పాల్గొన్నారు.

డోన్ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన బుధవారం సాగింది. ఉదయం 7 గంటల నుంచే సర్వే ప్రారంభమైంది. మున్సిపాలిటీలోని 16 సచివాలయా ల పరిధిలో కుల గణన ముమ్మరంగా జరుగుతోంది.

పౌష్టికాహారం పంపిణీ

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిడెంట్ డాక్టర్ మహ్మద్ హనీఫ్ చేతుల మీదుగా బుధవారం టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్లు అరుణ్‌కుమార్, కరీం, లెప్రసీ అధికారి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బేతంచెర్ల: విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడా పోటీలు అవసరం అని మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ మరియదాసు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోరుమానుకొండ మోడల్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు కబడ్డీ, వాలీ బాల్ పోటీలతో పాటు బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు 26న బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

డోన్ టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం అని కౌన్సిలర్ రైల్వే నాగేంద్ర అన్నారు. బుధవారం పట్టణంలోని 10వ సచివాలయం పరిధిలో హెల్త్ క్యాంప్‌ను డాక్టర్ షాబాద్ హుస్సేన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఉన్నత విద్యనభ్యశించాలి

ప్యాపిలి: ఆడపిల్లలు ఉన్నత విద్యనభ్యశించి మంచి స్థాయికి ఎదగాలని బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సరళాదేవి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు ఆమె పలు విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బంది విద్యార్థినులకు హెల్త్ స్క్రీనింగ్, హిమోగ్లోబిన్, బరువు, ఎత్తు తదితర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాఘవేంద్ర గౌడ్, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీజ పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని గొర్రెల కాపరి మృతి

ప్యాపిలి: మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన మద్దిలేటి (48) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..గార్లదిన్నె గ్రామానికి చెందిన మద్దిలేటి గొర్రెల కాపరిగా ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజులాగే గొర్రెలను మేపడానికి వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తుండగా గార్లదిన్నె సమీపంలో మద్దిలేటిని ట్రాక్టర్ ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పార్వతమ్మ ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జలదుర్గం ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

డ్రైవర్ల సేవలు అభినందనీయం



డ్రైవర్లను అభినందిస్తున్న అధికారులు

డోన్ టౌన్ : ప్రజలను ఎంతో జాగ్రత్తగా, ఓపిగ్గా గమ్యస్థానాలకు చేర్చుతున్న డ్రైవర్ల సేవలు అభినందనీయమని డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. డ్రైవర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఉత్తమ డ్రైవర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రమాద రహిత ప్రయాణాల కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం డ్రైవర్లకు గులాబీ పువ్వులు అందజేసి అభినందనలు తెలిపారు. డోన్ ఆర్టీసీ డిపోలో ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికై న రత్నమయ్య, హనీఫ్‌లను సత్కరించి నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

కోవెలకుంట్ల: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని కోవెలకుంట్ల డిపో మేనేజర్ తిరుపతయ్య అన్నారు. డ్రైవర్స్ డేను పురస్కరించుకుని బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లకు గులాబీ పువ్వులు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా యూనియన్ల నాయకులు శివరాం, నరసింహ, గిరి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.